# అన్ని అంశాలపై కొవిడ్ ప్రభావం

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే :** వ్యాపారరంగంపైనే కొవిడ్ తీవ్ర ప్రభావం చూపిందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణుడు డాక్టర్ రాజ్ భలా పేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యాపార చట్టాలకు సంబంధించి సీఎంఆర్ విశ్వవిద్యాలయంలోని లీగల్ సెల్ శనివారం నిర్వహించిన వెబినార్‌లో మరో నిపుణుడు డాక్టర్ పీటర్ వెన్‌డెన్‌తో కలిసి ఆయన మాట్లాడారు. లాక్‌డౌన్ అనంతరం వాతావరణాల్లో మార్పు, జాతీయ భద్రత, మానవ హక్కులు తదితర వ్యాపారేతర అంశాల్లోనూ మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. ఇ-కామర్స్, డిజిటలీకరణ, ఇళ్ల నుంచి పని తదితరాలు వ్యాపార వ్యవస్థలలో తీవ్ర మార్పును తీసుకు వచ్చాయని వివరించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని న్యాయ సంబంధిత పుస్తకాల్లోనూ కొత్త చట్టాలను రూపొందించాలని అభిప్రాయపడ్డారు. కరోనా కేసులతో ప్రపంచ జీడీపీ 3.8 శాతం తగ్గిపోయిందని, మరో నాలుగు నెలల్లో ఆర్థిక పునశ్చేతన ప్రారంభమయ్యే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

